Reg No M 757.

శ్రీ

అభినవసరస్వతి.

యనునొక మాసపత్రిక.

అష్టావధాని, జానపాటి పట్టాభిరామశాస్త్రిచేఁ

ప్రచురింపఁబడుచున్నది.

గుంటూరుజిల్లా, పల్నాడుతాలూకా, జానపాడు.

సంపు 3.] 1911 సం॥ జూన్ నెల. [సంచిక 6.

విషయములు.

చందానిర్ణయము సంవత్సరమునకు.

రు 20-0-0	సహాయులకు	రు 5-0-0
రు 10-0-0	చందాదారులకు	రు 2-0-0

భారతీవిలాస ముద్రాక్షరశాల, నర్సారావుపేట.

Printed at the Bharathi Vilasa Press,
Narasarowpet. And published at Janapadu
by the Editor Astavadhani
Janapati Pattabhiram Sastry.

1911

ఈసంవత్సరముచందా ఇచ్చిన—

సహాయులు.

1 తంగెడనరసింహారావుగారు,కరణం,మోర్జంపాడు.
2 పిరాట్లసీతాకాంతంగారు, చింతపల్లి.
3 పిరాట్ల సత్యనారాయణగారు, చింతపల్లి.
4 కొప్పరాజుగురుచంద్రశేఖరరావుగారు ఫారెస్టుగార్డు, మేళ్ళవాగు
5 కంచర్ల లక్ష్మయ్యగారు, ఫారెస్టుగార్డు పాపయ్యపాలెం.
6 వుప్పలపాటి వెంకటసుబ్బయ్యగారు, కరణం వుప్పలపాడు.
7 వెలుగూరి పిచ్చయ్యగారు, పెదకొదమగుండ్ల.

ఇవ్వవలసినవారు—

8 సూరిదేవర సుబ్బానాయుఁడుగారు, తుమ్మపూడి.
9 తుముకునోటి నరసింహారావుగారు, తిరుమలగిరి.
10 తడిసిన రామధర్మారెడ్డి దేశముఖుగారు కొమ్మెడ.
11 కాకుమానుహనుమయ్యగారు నర్సారావుపేట.
12 రాజశేఖరుని లక్ష్మినారాయణగారు, కరణం, చిట్యాల.
13 గోపాలునిరామలింగయ్యగారు,ముప్పాళ్ళ.
14 ఘడియారం వెంకట శివశాస్త్రిగారు, సంగంజాగర్లమూడి.
15 బూదరాజు వెంకటసుబ్బయ్యగారు, కరణం, స్వర్ణ.
16 ఏలేశ్వరం వెంకటసుబ్బారావుగారు, వకీలు సిద్దిపేట
17 కలవలపల్లిరంగయ్యశాస్త్రిగారు,భాస్కరాచార్యులు, యేలూరు
18 మంచిళ్ళ నారాయణరావుగారు, కంభంపాడు.
19 గుజ్జాల వెంకటరెడ్డి దేశముఖుగారు, గుండవరం.
20 గంభీరరావుదేశాయిగారు, లింగన్నపేట.
21 సైదుఖాసింసాహెబుగారు ఫారెస్టుగార్డు, చింతపల్లి
22 గోరంట్ల పున్నయ్యగారు, వుప్పలపాడు
23 మెదకు శేషారావుదేశముఖుగారు, నల్లబల్లి.
24 చింతలచెరువుగోవిందరెడ్డిగారు,గ్రామమునసబ్ చంద్రాజుపాలెం

ఈనెల సొమ్ము చెల్లించిన చందాదార్లు

1 వెంకటపాపరాయభారతీనిలయ. శెక్రటరీగారు మైలవరం.

శ్రీమత్.

అభినవసరస్వతి.

——:(౦):——

ఇది మాసమునకొకసారి ప్రచురింపబడును.

గ్రంథస్వీకారము.

అహోబలపండితీయమును వారకాంతయు నాస్తికమంత్రమును గ సుమిత్రమును రుక్మాంగదనాటకమును విచిత్రబిలహరనాటకమును వసంతవిలాసభాణమును మహమ్మదీయమహాయుగమును మహాకాశ్యపస్థానములంకరించినవి - ఈగ్రంథముల విషయమై మాయభిప్రాయము ముందుఁ దెలుపఁగలము.

మహారాజశ్రీ ఆంధ్రపత్రికాధిపతిగారి సముఖమునకు

ఉ॥ పత్రిక పత్రికన్నఁ బ్రతిభాయుతమైన యనేక ప్రాంతముల్
మైత్రిని బొందముల్ సలుపు మాదిరిని నిలచిన తానకేమి గదో
చిత్రపుఁ గ్రొత్త పద్ధతులు చేర్చి రచించు బ్రతిసామ్య మాసమీ
ధాత్రిఁ ద్వదాంధ్రపత్రికను దప్పక పంపరె యెల్లదేశముల్ (యన్
కంపు వ్యాసములు చూడఁ బెక్కులు వ్రాసెడివారలును ఖ్యాతవర్తనులర
నాసిం బహుదేశ్యములతో భాసురవృత్తాంతములును బఠింపంగన్
తే॥ అంతులేనట్టి విషయాలకాలవాలమైనమీ పేపరగ్గింపనగునె వశము
నాగరికుఁడైన నొకకొంత పొగునే మొకాని నేఁజూపవుడసుమీ నిజము
ఉ॥ పేపరుఁ గాంతమన్నఁ గను బెద్దప్రుటల్ పది గల్గినట్టిదాఁ (గ
జూపముఁ గాగితంబు బహుసుందరమైమృదువై గరిష్ఠమై
యూపయుఁగూర్ప, గాఁ బడెడియక్కరముల్ నగుముత్యపుం పోయల్
లోపము కేమియుండు మహిలో నిటువంటి త్వదీయపత్రికిన్
చంద్రమనముం దేహమందుఁ గడు మంచిగ స్వాస్థ్యము లేకయుండుటన్
ధనమును బత్రికం గొనెడితజ్ఞులు వేగమ పంపకుండుటన్

దినములు పెక్కులేగు తుదనేఁ బ్రచురించుచు నాదుపత్రికన్
బనిచితిఁగాని మీకడకుఁ బంపనుగా బ్రతిమాస మివ్విధిన్

కం॥ నాపంపుట యిటులుండఁగ మీపత్రిక వాసరంబు మిగులక మునుపే
బాపురె! మాకందినదై యీపృథ్విం గలుగువార్త లెల్లఁ దెలుపుచున్

ఆ॥ పెట్టెనింపినింపి పెద్దపుస్తకమొండు వచ్చె వత్సరాదివచ్చునటకు
నద్దివిప్పిచూడ నహహా! యేమివచింతుఁ జిత్రకన్నవడి యెశీఘ్రముగను

కం॥ ఎందఱి ఫోటోలున్నవి యెందఱి వ్యాసంబులున్న వెన్నఁగ దానన్
సుందరమై ద్రష్టలకా నందదమై శ్లాఘ్యమగుచు నలరెనుగాదే

ఉ॥ ఎన్నిదినాల్ పఠించినను నెంతయుసాంతముగాదు దాని గ
న్గొన్నజనుం డొకండయినఁ గొంచుఁగరంబున నేడ్క దానిలో
నున్నమహావిచిత్రముల నెయ్యనఁ గాంచకయుండఁ డెంతయున్
సన్నుతి సేయఁగాఁబడియె సర్వజనంబుల చేత నిద్దిసూ

ఉ॥ ఎందఱొ పత్రికాధిపతులీభువినుండిరి కాని చూడ నీ
చందము వత్సరాది పయిసంచికఁ దీసినవారు లేరుగా
యుందురొ యేమొ! యీపయిని నుండవుసుమ్మిట్టులన్ విశేషముల్
పొందితిపో యశంబు శశిపూషులు వర్తిలుదాఁక నింటిపైన్

ఈయుత్తరము నిరుడు వ్రాయఁబడినది. మా మాసపత్రిక,గై కొని తమ వారపత్రిక యిచ్చుచున్నందుకే వారికిఁ జాలభారము కలుగఁజేసినవారమైతిమని తలంచుచు నేతత్సంవత్సరాదిసంచిక యందలి దిన్ప్రతచూతిశేయుము చే0-6-0 కు వీపీ చేయుఁడని మేము వ్రాసినట్లు చేయకపోఁగా 0-5-0 లు ఖర్చు పెట్టుకొని రిజేష్టరు చేసికూడఁ బంపిరి. వీరిపత్రికయు వీరిసంవత్సరాదిసంచికయు సహస్రముఖముల శ్లాఘ్యములగుట సరిక దా వీరియౌదార్య మంతకిను మిక్కిలి పొగడఁదగినదియై యున్నది కావున వీరినిగాని వీరిపత్రికనుగాని యింతకెక్కువస్తుతియింప శక్తి చాలక కృతజ్ఞుఁడనగుచు నిట్లే పత్రికం బ్రచురించుచు దీర్ఘాయురారోగ్యసంయుతులుగా నుండఁజేయ సర్వేశ్వరుం బ్రార్థించెద.

పత్రికాధిపతి

ను సోదరియు జగన్నాథగిరికి వెళ్ళుటయు వీరికి తెంగిరాలనారాయణశాస్త్రి యను విద్యార్థి యుండుటయు నప్పుడు దల్లి గారికి జ్వరము వచ్చుటయుఁ దండ్రి గారు తమదమ యంతీకళ్యాణము గ్రంథమునకు ధన మిచ్చుటయు లోనగు ననుపయుక్తాంశములు వదలి కొని ప్రకృతోపయుక్తమనితోఁచిన మ॥రా॥రా॥ దేవగుప్తం భారద్వాజము గారు వీరిక వనమున కెంతయు సంతసించుటనుంతి విమర్శింపఁబడుఁ గాక, ఈభారద్వాజముగారిం గురించి యాధునికాంధ్రకవితాపితామహుఁ డని యనేకులచే మెప్పు వడసి నట్టియుఁ గీర్తిశేషులైనట్టియు బ్ర॥ అల్లమరాజు సుబ్రహ్మణ్యకవిగా రిట్లు వ్రాసియున్నారు, —

కం॥ సరసీభవ భవతరుణ్డ్రీ, కరచామీకర విపంచికా సంజాత
స్వరరుచిరవచనరచనా, పరితోషితబుధసమాజ! భారద్వాజా॥

ఆభారద్వాజముగారు నిజముగా సంతసించినచో వీరు తుట్టతుద నుదాహరించిన పరిశంసాపత్రికలు తమకున్న నిదియే మిన్న యని చెప్ప వొప్ప అగుఁగాక యొకరు మెచ్చి రేమిలాభము కవనము చూచినఁ దేలదా, ఈక్రింది వాక్యసందర్భమును జూడుఁడు.

“నాను బాల్యమునుండే నాగ్రంథమును జక్కఁగా ముద్రింపఁ జాలనైతిని మెండియు నిప్పు డది మిక్కిలికఠినముగా నుండుటచే వ్యాఖ్యాసహితముగా నచ్చొత్తింప వలెనని నాతలంపు”

అచ్చొత్తింపవలసినదే కాని పిమ్మట నది మెండియు మిక్కిలి కఠిన మగు నేమో యూహించి కొనుఁడు క్రమముగఁ దడిసినములక కుక్కినలెఁ బిరు సరుగుచున్నట్లు మీవాక్యమే చెప్పుచున్నదిగదా! చదువరులారా! ఈగ్రంథమే కవితాపత్రికయొక్క టైటిల్ పేజీపైఁ బ్రకటించిన దమయంతీకళ్యాణము, ఇదియే 12 వ యేటప్రాయముగా రచియింపఁబడి 14 యేట (ఇన్నాళ్లి) విపులము చేయఁబడినది దీనికే రాజమండ్రీ కాలేజీ సీనియర్ బండితులగు బ్రహ్మశ్రీ ఆకొండి వ్యాసమూర్తి శాస్త్రులవారు వ్యాఖ్యానము వ్రాయుట, మెండియు నది యిప్పుడు మిక్కిలి కఠినముగా నుండుట కదియే హేతు వేమో! లేకున్నచో మెండుటఁ గొంచెము కఠినముగా నుండి యే గ్రంథమైన నానాఁటికి మిక్కిలి కఠినమగుచుండునా!, ఔరా! అత్యద్భుతము ఈబాషయంతయు నేను జిన్నతనమునందే మిక్కిలి కఠినకవిత్వము చెప్పఁగలవాఁడ నని వ్రాయఁబోయి తుదకుఁ “టెంకా

యపిచ్చికొండ చేయుట తప్పవేలుకాదు. ఆపంక్తు లెందులకు వ్రాయఁబడినను ప్రకృత మాకళ్యాణము తప్పులరడక యని తేలుచున్నది. స్పష్టముగా వచనమునయితేను రెండు పంక్తులేని వ్రాయలేనియిప్పుడుహాకవి గ్రంధము చెప్పినట్లు చెప్పుఁగాక దీనికిఁ బెద్దపండితు లని పేరందిన శ్రీవ్యాసమూర్తి శాస్త్రులవారు వ్యాఖ్యానము వ్రాయుటా! ఇది యెంతవఱకు సత్యమో! ఈయసందర్భముఁ బీఠికనొక్కింతసేపు వదలి యిఁక వీరిశతవిధానమింబుకచర్చింపఁ బడుఁగాక. వీరుతఱచుగా ఘంటాశతమునకుఁ బర్యాయపదముగా "శతవిధాన మని వాడుచున్నారు, ఈపదమునకు గంటలో శతమును జెప్పుట యనునర్థము లేకున్నను ఎంతకాలములోనో యేవియో నూఱు చేయుట, యనునర్థము మాత్రము చెప్పికొనవచ్చును. ఇది శ్లో॥ యస్య కస్య తరోర్మూలం యేన కేనాఽపి మిశ్రితం యస్మై కస్మై ప్రదాతవ్యం యద్వా తద్వా భవిష్యతి" అన్నటులున్నది వ్యాఖ్యానశతమున నానందియము తీఱునటొన్నను వీరిశబ్దమును శతావధానమును శతవధానముగా మార్చినట్టే శతావిధానము నుండి సృష్టించినట్లు కనుపట్టుచున్నది. 49వ పుటలో,—

"కం॥ ఇవె సందేశములు బహ్మకుఁ
గవిద్వయ మవధానవిధులకెట్టి మొదటిఁగ
మమ్ము విధాన మ్మొనరింపఁగ
భూమిలోఁ బుట్టించె పుణ్యాత్ముఁ డకట॥"

ఇట్లు వ్రాసి యున్నారు. ఇందుఁగలయసందర్భమును ముందుఁ జెప్పఁదలఁచి ప్రప్రథమమున "మమ్మవిధానము" విచారింతము. ఇట "మమ్ము" అవిధానము, అని పదచ్ఛేదము, దీనింబట్టి వీరిశతవిధానములోని "విధాన" మాయవిధానమునుండి అకారలోపమును బొంది వచ్చియుండక తీఱదు. అచ్చుపొరపాటు పాటపాడుటకు శుద్ధపత్రికలో దిద్దఁబడలేదు. భ్రాంతివశమునదిద్దక పోవచ్చునను కొందమన్నను, పరిష్కృతమునర్పడినది వీరు నూతనముగా సృష్టించినపేరుగల విధానము కాని అవధానము కాదు. కావున నట "అవిధాన" మనియే పదచ్ఛేదము చేయవలెను, అట్లే యైన నీ "యవిధానము" గంగాస్నానమొనర్పకతప్పదు, శతవిధానమనఁగా వైనిచూపిన వ్యుత్పత్తింబట్టి శతముయొక్క చేయకుండుట,, అనియర్థముకాని వీరనుకొనునట్లు శతముయొక్క చేయుటయను నర్థము కాదు. మరలవీరి "పరిశ్రమ

"మొక్క కారివమ్ము" ప్రత్యక్షమైనది. అదియేదో వినవలెను. కవియభిప్రాయమును అనుసరించియో ప్రకరణము ననుసరించియో కుదిరినను నిఘంట్వాదికములందు శబ్దమో అర్థమో కుదురదు. "అవాప్యోరుపసర్గయోః" అను దానివలన "అవ" కు లోపము కాని అపికి లోపము రాదు, నిజ" తిరుపతి వేంకటేశ్వరులు అక్కడక్కడ శతావధానమనుటకు బదులు "శతవధాన"మని వాడిరి కదా! దానికి వారు పాణినిసమ్మతమైన దీనికి నియమము కాదు గూడదా! యని స్ఫురింపించినట్లున్నది. వెనుక నొక శతావధాని శ్రీమాన్ మాడభూషి వేంకటాచార్యులవారి "అక్షిభ్రువ" ప్రయోగమునా ధారము చేసికొని తాము చక్షుర్భ్రువ శబ్దమును బ్రయోగించెనని వినికి, "స్మృతిస్వాగతినిశ్చింతనీయా" కనుక దీనికిట్లు వ్యాఖ్యానము వ్రాయబడునంగా, గిరుషులాంటిలో శతము జెప్పుదుమని ప్రజ్ఞ గొట్టుటయే గాని యదియు సత్యము, కావుననే దానియాథార్థ్యమును దప్పుటకై సత్యస్వరూపుడగు భగవంతుడే క్రొత్తపనికి నాంకినపేరు దీనికి వీరిచే బట్టించెనని యూహింపవలసియున్నది. "రా భగోత్తునరాంకణాః" అనునట్టి పేరెంగులకో! వీరు మొన్ననవరాత్రులలో నేకప్రాస మీఁద నూఱు చరణములుగల మాలిక రచియించిరంట! దానికి "శతప్రాసమని పేరి డిరంట! ఆనామధేయముగూడ బనివంటిదే, ఏకప్రాసమందునగో! యట్టినూఱింటను శతప్రాసమందురో యెఱుఁగనివారుందరు, అట్టిని ప్రతిపద్యమును చతుష్ప్రాసము కావలయుఁగదా! కావున వీరిట్టినామకల్పన లోనర్చుట క్రొత్తయేమియు గాదు, పోనిందు "మమ్మువిధానమనుచో "మమ్మునకు, అ, విధానమని పదచ్ఛేదమందుం! అదియును దుదకగ్రగణ్యు, వెనుకటి ప్రాశ్నమిశ్రిత్వ విచారణలోని "మే మీ, మొమ్మొమ్మొ" అయినట్లే యిదియును "మమ్మమ్మమ్మ" యగును, వీరే కారు, నగిన దా వీరును గాఁడ గారు. అట్లే నో నేపకార్గ్ర కాకారము విఱిచినచో ననర్థము కావలసివచ్చును, పైవిషయమున టుంచి యీబ్రహ్మకింత తెలివితక్కువ యెందులకువచ్చెనో చర్చింతము, బ్రహ్మ తానుగవియై యవధానవిధుల కష్టమెఱిఁగి (ఇటనవధానపదుల,, యనిన మఱియునను కూలను) వీరియవధానమొనర్చుటకుఁ బుట్టించుట దప్పుకాదా! అతప్పున కాతెఁడుసైంచియుఁ బుట్టించుటచే వంచనార్హుడైనాడు, ఆబ్రహ్మకిట్టి తెలివితక్కువ యున్నట్టుపూర్వులు వర్ణించియేయున్నారు.

"సీ॥ దానసీలుర నెల్ల దీనులఁజేయు లుబ్ధాత్ముల కర్థలాభంబు గూర్చు
దీర్ఘరోగులఁ జేయు దివిరి సంపన్నులనారోగ్యమొసఁగు ధూర్తులకు
నూఱేండ్లజీవులఁ జేయును గుణవిద్యాధన్యుల నల్పజీవులఁ జేయునల్పమతుల

సుజనప్రభులకాత్మజులఁగూర్ప మాని పేరులకెల్లబహుళసంతానముఁగను
తే॥ గీ॥ కులమునకో యంతలకథకారబలము లిచ్చి, కులమువారికి దిరిసంపుకూడో సంగు
నోర్చి జతసమకూర్పఁడు కూర్చెనేని, బ్రహ్మ తానిట్లు చేయును బాపకారి॥

సీ॥ తాత పేదటట యవ్వగాదట! తల్లి చంచలురాలు పరమయాచకుఁడు తండ్రి;
కొడుకు సన్న్యాసి జారుఁడు సోదరుండు మాతులుఁడు గురుద్రోహి తోడఁబుట్టు,
పాలుఁబోతు శిఖండి బావ మేనల్లుఁడు బహుకోపి యప్పలబ్రతుకుఁగులము,
పనికులాలకస్ఫూర్తి భావంబు దరిలేనిది ల్లాలుతాగ పట్టింగ నాభి,

తే॥గీ॥ తానుదలగొట్టమారియై తగుచునమమ, జగములన్నియుఁదనదు పాలగునటంచు
దలఁచుటయె కాని తనమాటతా నెఱుంగ, నజాలఁ డేలాటి పెద్దజేజేల పెద్ద॥

(యామినీపూర్ణతిలక)

బ్రహ్మ చేసిన తప్పులలో "నందులకుఁదగునట్లొతగరో" యని విచారింపక తన్మూన వధానులుగా సృష్టించుటగూడ నొకతప్పే" యని వీరాక్షేపించినట్లా పద్యసరణి చెప్పుచున్నది. ఇంక వీరు క్రమమైన సభలో నూఱుపద్యములు చెప్పఁగలరా! లేదా! మున్నొనర్చినదినిక్రమాలేక కపటమా! యనునంశము విచారింతము, 28 వ పుటలో నీరువిధానమునకుఁ గట్టుబాటు లేర్పఱచుచు

"కృత్యాదిని రెండు మూడు మాత్రము స్పర్ధపద్యములుండ వచ్చును,,

అని వ్రాసిరి, రెండును మూడును గలిపికోవలెనని వీరనవచ్చురేమో! అంగల కేయొప్పికొందము, కాని యీవాక్యమే తాత్పర్యముతో వ్రాసిరి.! ఘంటాశతము చెప్పునప్పుడంతకు మున్ను చెప్పినపద్యములే యొప్పఁజెప్పుటను వీలుండఁగూడదని యేకదా! అట్టిచో వీరియవిధానద్వయమునులోఁబ్రార్థనమిపచే నేమి యితరవిషయమిప చేనేమి యెన్నియున్నవో చూతుము, ప్రతిష్ఠావంశము (శతవిధానము) లో 13 వఱకును, రామాయణము (డిటో)లో 21 వఱకును నాశువులో నే చెప్పవలసినవని యనుమునకు లోఁగని యితరవిషయక పద్యములు వీరికావ్యాజమునఁగలవు అని యప్పు డేరచించినంగుల కుసాక్ష్యమేమి! యిరువదియొకటి మాటనటుంచి కథలోనికిదిగిన పిదపరచించిన వనుకొను

యొక్క "ద్విజరాజ" యన్న యయ్యాఖ్యాహతో నె
శివుఁడు తలలోననమృతాంశుఁ జేర్చెఁగాని
కుతిలమందు నిశేషించి గొప్పవారు
చిన్నవైనను మిన్నగం జేయుచుందు). 18

కృ— (ప్రవేశించి వంగినమస్కరించుచు)

సీ॥ అభ్రశూన్యంబైన యాకాశమండలి పూర్ణచంద్రమరీచి పుంజమనఁగ
మాఘాదికంబులౌ మాసంబులందలి స్వర్నదీ విమలప్రవాహమనఁగ
నీరమౌ భాగంబుగా రహించుచునుండు శ్వేతతామరతూండ్ల జాతమనఁగఁ
బ్రకృతనిర్ముక్తమై పరగుచుండినయట్టి గూఢపాద్విభుని మేల్కుబుసమనఁగ
ఘనగజాధిశు దంతపుంగాంతియనఁగ, నెన్నవామంచుధారల యిల్లనంగ
వెలయువింజామరంబును వేయుచుండెఁ, బార్శ్వగతుఁడౌచుసింహళపతినృపాల!

రాము—మహారాజ!

సీ॥ జయలక్ష్మికిఁ నివాసస్థానమైన యస్తోకభాసుర పుండరీకమనఁగ
గగనమార్గంబున గ్రాలుశరత్కాల విమలరాకాచంద్ర బింబమనఁగ
సవినయంబుగ సేవసల్పంగమది నెంచి మూర్తిఁదాల్చిన మీదుకీర్తియనఁగఁ
క్షాత్త్రతాపార్చిస్సు తగవసించుచునుండు స్ఫటికనిర్మిత దివ్యసౌధమనఁగఁ
జాలభాసించు నీసితచ్ఛత్రరాజ, మంసమునఁ బెట్టి కేల్దోయి నమరఁబట్టి [ముగ
యిడుగో మీమ్రోలఁ గామరూపేశ్వరుండు, నిల్వఁబడియున్నవాఁడు తానిచ్చల

ఇదియునుంగాక.

చం॥ మదముస్రవించు నేనుఁగులమందలనర్పణచేసి సంతసం
బొదవఁ గళింగదేశపతి యొద్దవసించుచునున్నవాఁడు సం
పదధికుఁడైన గౌడజనపాలుఁడు స్వార్థముసర్వముజ్ఝి భవ
త్పదములనొప్పఁజెప్పి కడుభక్తి భజింపుచునుండెఁ జూడుఁడీ 21

కృ— ప్రతిపురుషుని నెట్లు నివేదింపఁగలను. సంక్షేపముగాఁ జిత్తగించుఁడు.

సీ॥ మదజలవాహినీమహితంబులైనట్టి యెత్తైన కడుమంచియేనుఁగులను
లయదప్పకుండ నడ్గులువేయుచుండెడి గొప్పగొప్ప సుజాతిగుఱ్ఱములను
సాలంకృతంబులౌ సర్వాంగములుగల్గి చూడసొంపగునట్టి సుందరులను
వెలఁజెప్పఁగారాని వింతరత్నములను దీరుతీరగు వస్త్రభారములను
గానుకఁగాఁగొని పరిజనగణముతోడ, జెప్పుకొనుచు బహిర్ద్వారసీమయందు
నతికిసమయంబుఁజూచుచున్నారు రాజ! కోటికెక్కువయౌనటుల్ కూడినృపులు.

ఉగ్ర—(హర్షముతో) వాసుదేవ! నీచేననుగ్రహింపఁబడి నిన్ను సహాయునిఁగాఁ గాంచినవారి కిది యెంతటిపని.

చం॥ ఎవరి ననుగ్రహంబుమెయి నీకుఁగృపసేసెదొ నీవు వారి కీ
యవిరళరాజ్యభోగవసుధాదిక సంపద లెంతపాటివో
భవదనుకంప యొక్కత్రుటిఁ బైఁ బ్రసరింపఁగఁగల్గుమానవుల్
శివపదమే భజింపఁగను సిద్ధులిఁకేటికి విష్ణుకారుణ్య. 26

ఇదియునుంగాక.

సీ॥ మంచిగంధముకంటె మఱివెన్నెలలకంటెఁ జల్లనై కడు విలసిల్లెనమ్మ
కరము విశాలమౌ గగనమండలికంటె భాసురంబై కనుపట్టెనమ్మ
వన్నెకెక్కినయట్టి కిన్నరస్త్రీలచే గీయమానంబౌచుఁ దొరలెనమ్మ
అత్యంతనియతిమై సమ్మృతవారాశిచేఁ గరమథితంబౌచుఁ బరఁగెనమ్మ
చెడుపరీవాదమున భయపడెదునమ్మ, భువనరక్షణవలన నిక్కఁబొందెనమ్మ
నీదుసౌజన్యజనితమై నెగడుయశము, నేమనుచు వర్ణనముసేతునోముకుంద!

అందుకీయరుదెంచిన యందఱిని యథోచితాచారచతురవచనాదులచే నీవే స్వయముగా సంభావింపుము. ఇతరు లుపదేశింపవలసిన దేమియున్నది.

కృ— చిత్తము (ఇట్లు వెలుపలికిబోయి ద్వారసమీపమందు నిల్వఁబడి కుడిచేయి యెత్తి యుచ్చైస్స్వరముతో) ఓహో నానాదిగంతాగతులైన సామంతులగు సకలభూపాలురారా! ఓహో సజానపదులగు పౌరజనులారా! శ్రీమంతులగు నుగ్రసేనమహారాజుగారియాజ్ఞ సావధానులరై విని వక్ష్యమాణరీతివర్తించుఁడు.

సీ॥ మీమీపదంబుల మీరుప్రవేశించి నిత్యోత్సవంబుల నెగడుఁడింక
దుష్పథంబులనుండి తొలఁగిపూర్వపురీతి నుచితమార్గంబుల నుండుఁడింక
సుకృతులొనరించి యుపకృతులయ్యును సురుచిరానందంబు నొందుఁడింక
నార్జితద్రవ్యమం దొకభాగంబె కార్యపికిం బన్నుగట్టుఁడింక
నీశునానతి శిరసావహించి యెన్న । మంచికానుకలొసఁగి సేవింపుఁడింక
మీరు మీమీహితంబులుమీమనముల । సంతతంబును గోరి వసింతురేని॥ 28

(పురలఁ బ్రవేశించి) మహారాజా! భవదుక్తప్రకారమాచరించితి మీశాసనము పురనగరజనపదంబుల చాటింపఁజేసితిఁ గూడ లోకపాలురును బ్రసాదదానాదులచే ననుకూలురుగాఁ జేయఁబడిరి ఇఁక భూపాలురన నెంత స్వామిహితైషులగుజనులును సముచితపదంబులం జేర్పఁబడిరి సకలదేశస్థులను సంతోషపెట్టితి ఇంకను నీకేమి ప్రియము నాచరింపవలె.

ఉగ్ర)—వాసుదేవ! చేయఁదగినకార్యమింకనునేమిమిగిలియున్నది.

ఉ॥ పుట్టినదాది రాక్షసుల బూడిదజేసితి నక్రమంబుగన్
బెట్టిన బంధమోచనము నీవొనరించితి మాకుఁ బ్రేమనో
గట్టుచు లేవనెత్తి దయఁ గాచితి గోవుల సంప్రదానుండిగాన్
బెట్టితి నామొప్పని గనుఁ గ్రీతి నకంటకరాజ్యభారమున్॥ 29

ఐనను నిట్లగుఁగాక.

సీ॥ వర్ణాశ్రమంబుల వరుసఁ బాలించుత ధర్మమార్గంబున ధరణిపతులు
ఇష్టార్థముల నెల్లఁ దుష్టిఁ గాంచితుసుత యత్నరక్షితయైన రత్నగర్భ
నెలమూఁడువానలు నిలిచివర్షించుతఁ బైరులు పెంపుగా వారిదములు
ఇతరులపైనుండునీర్ష్యలవిడుచుత దూరమాలోచించి దుష్టజనులు
గుణపరిగ్రహణంబె తాఁ గోరియెపుడు । సలుపుచుండెడుఁ గావుత సజ్జనాళి
కావ్యసుధలెస్సనర్పించి కవిముఖములఁ । జిరమునృత్యంబు సేయుతఁ గరుణవాణి॥ 30

మఱియును.

ఉ॥ సాహితియన్ సుధాంబునిధి స్నానముచేసినమానసంబుతో
శ్రీహరిసత్కథాళిఁ బరిశీలనచేసి ప్రమోదమంది యు

త్సాహముతోడఁ దీయనగు చారుప్రబంధములల్లు పండితుల్
స్నేహముమీర గానమునుజేయుతఁ గంసవధంబు నెప్పుడున్ ॥ 31

కృ— ఇట్లగుఁగాక.

(అందరు నిష్క్రమింతురు)

గద్య.

ఇది శ్రీజానపాటిపట్టాభిరామశాస్త్రిచే నాంధ్రీకృతంబగు
కంసవధమున సప్తమాంకము,

సంపూర్ణము.

కం॥ దినదినముఁ బోయి కమలా,క్షునిమజ్జనతోయములను గుంజరజాబీ
ర నవీనభూరుహంబున, నవలుం బిందియులు కాయ లధికంబయ్యెన్. 219

ఆ॥ పండియున్న నిమ్మ నిండి కాయలఁ బూలఁ, గ్రాలుచున్నఁ బౌరకాంతలెల్లఁ
జూచి సంభ్రమమున సుతవాంఛఁ గొంద ఱ, బ్జాతముఖులు వారిపజ్జఁ జేరి. 220

సీ॥ చతురపతివ్రతాచారనిత్యాధారకలితాత్మ బ్రాహ్మణాంగన యొకర్తు
సతతకారుణ్యభాషాసుధాపోషితాఖిల దీనజనబృంద వెలమవెలఁది
వహితశిల్పాదినిర్మాణసంధామాపహ స్వర్ణకారసంభవ యొకర్తు
ఘటశరావాదిప్రకల్పనాచాతుర్య శుభ్ర కులాల ప్రసూత యొకతె
తనువినిర్మల రజకభామిని యొకర్తు, పరమకళ్యాశ నాపిక ప్రమద యొకతె
వరుసఁ గుమిగూడి సంతానవాంచ జేసి, కొల్చిరి త్ర్యంబకును జితక్రోధనులగుచు. 221

కం॥ లలనలు షట్త్రింశద్దిన, ములు నోమినఁ దన్మహీజమునఁ బండెఫలం
బులు మూఁడు వానిఁ గనుఁగొని, జలజాక్షునకర్పణంబు సలుపుటకు వెసన్. 222

ఆ॥ పద్మరాగరచితభాజనంబుగ ఫల, త్రయముఁ బసిని తోఁటి తనరఁ జెట్టి
తోడి మెలుఁజిపి తెచ్చి తోయజాక్షులు వాసు, దేవపూజలెల్లఁ దీర్చిపిదప. 223

చం॥ ప్రజనితభక్తిఁ జెన్నునిశిరంబున నొక్కఫలంబుఁ బెట్టి త
ద్భుజముల నొక్కటొక్కటిగఁ బొందొనరించి నుతించి హస్తపం
కజములు మోడ్చి చంపకసుగంధులు ప్రొక్కిన వేడ్కఁ దక్కి త
త్కుజనవగోధ పశ్చిమము నుండఁగఁ జలితాంతరంగలై. 224

తే॥ తనరఁ బశ్చిమమున మ్రొక్క దక్షిణంబు, దక్షిణంబున మ్రొక్క నుదఙ్ముఖంబు
నట్లు మ్రొక్కినఁ బ్రాఙ్ముఖంబైనఁ జూచి, తిట్టె నైతమ చెన్నునిదిక్కుఁ జూచి.

సీ॥ కఠినచిత్తుఁడ వైనఁ గాదె నిన్నొకవిప్రవరుఁడు కోపము కేర్ధువారఁ డన్న
దుర్బుద్ధి వగుటఁ జేఁ దొల్లి నిన్నొకజటాధరుఁడు దుర్జన్మమెత్తంగఁ దిట్టెఁ
గుటిలచిత్తుఁడ వౌటకును నిన్ను గాంధారి వగనొంది వంశాంతముగ శపించె
మాత్సర్యయుక్తి మున్మాంసపుంకరటము వశిని ద్రవోఁడిట్టెఁ బర్వతుండు
క్షమ నసీవార నరుని సుజ్ఞునులఁ బోమి, జీతమూయని కొలువుఁ జేసితివి నిన్ను

నెఱిఁగికొనియాడుటెది మాదిమఱుపుగాక, నిర్ణయింపఁగ నేల సువర్ణచేల!. 226

కం॥ ఈలీలనిన్నుఁ గొలిచితి, నాళీకదళాక్ష! పెక్కునాళ్లయ్యె వరం
బీలేనినాఁడు దగనీ, మోలిన్ బ్రాణంబువిడుతు ముచికుందనుతా!. 227

కం॥ నాఁ డా ద్రుపదతనూభవ, వేడిన వస్త్రయుపటములు వెసనిచ్చిన నీ
జాడలెఱుంగనె? మురహర! యాడుమొఱల్ వినఁగదయ్య యంభోజాక్షా! 228

చం॥ అని ప్రార్థించిన దైత్యమర్దనుఁడు నయ్యంభోపతాక్షి నిం
పునఁ గారుణ్యరసప్రవాహము వెలింబోఁగారఁ దత్పాంజలిన్
దనశీర్షంబునఁనున్న పక్వఫల మౌదార్యంబునం బెట్టె నా
ఘనమానీంద్రులకన్న నెక్కుడగు ముగ్ధాభక్తిభావింపఁగన్. 229

కం॥ ఈరీతిఫలము నైతమ, హారిమితోఁ దుంచి తోడికోమంద్రకుఁ బెం
పారఁగనిచ్చిన నడిగొన, నేరక చేసాప రైరి నీరజవదనల్ 230

కం॥ చేసాచక యేరాండ్రి, స్త్రీసతితోఁ బలికి రంబుజాక్ష! ముకుంగుం
డీసరణిఁబక్షపాతము, చేసినఫలమేలమాకుఁ? జిగురుమనుమన్మా. 231

వ॥ అనివిసర్జించిన 232

శా॥ ఆరీతిన్ ఫలమొల్లకున్నదనయేరాండ్రన్ విసర్జించి పెం
పారన్ విప్రకళాద పాదజకులాల చ్ఛాగన ఘాళన
త్కారాచారకులోద్భవాంగనల కిష్టాపూర్తిగానిచ్చెఁ ద
త్సారోదారఫలార్థ మప్పడఁతు లాస్వాదించి రానమ్రతై. 233

ఆ॥ పద్మనయనుఁడిచ్చుఫలరసంబున నైత, తలిరుబోఁడి దాల్చె దోహదంబు
వహ్ని దేవుఁడిచ్చువర తేజమున శక్తి, హరుని గంగదాల్చు కరణిగాఁగ. 234

కం॥ తప్పెనెల చన్నుమొనలన్, గప్పెక్కెలతాంగి కొను గానఁగనయ్యెన్
విప్పగుగండాదర్శము, లొప్పెఁ గెంబాండుకాంతి యొనరినతనన్. 235

కం॥ జడవృత్తిఁ బొందెగమనము, పడఁతికిరుచియయ్యెమన్ను బ్రామకు నారే
ర్పడె నాహారపువాంఛలు, తోడితోడి లోభించె నిదుర దుర్భరమయ్యెన్. 236

తే॥ గర్భభారాననతాంగియై కమలనయన, కువలయాప్తునిఁ గోరు చకోరిపగిదిఁ
బుత్రజననంబుఁ గోరి యప్పువ్వుబోఁడి, సంబరమునొంద నొక్కదినంబునందు. 237

కం॥ సుతుఁ డుదయించినతఱి నీ, క్షితి గడగడవడఁకెఁ జిమ్మచీఁకటి గవిసెన్
శతధృతియెడలె దిగీంద్రులు, మతిదప్పిరి సూర్యదీప్తి మాసెన్ నింగిన్ 238

తే॥ కావుకావున సుతుఁడు వాపోవుచున్న, యక్కపిన్నక్క తద్వృద్ధ మాలకించి
యరిగి పురిటింటనున్నయత్తాంబ కన్న, సుతునిఁ గళఁ జూచి తల యూఁచి సుదతిఁ జూచి

వ॥ ధరణీనాథు లమాత్యులున్ వినఁగ మిత్రభ్రాతృ సామంతభూ
వర సైన్యాధిప సత్సభా మహితవిద్వన్మధ్యసింహాసనా
స్థిరశోభేశుని నాయకుం గని దయాదాక్షిణ్యభావంబు సుం
దరకన్యాంగముఁ దాల్చెనో యనఁగ నుత్కంఠార్తితో నిట్లనున్ 240

తే॥ బ్రహ్మనాయుఁడనా బరబ్రహ్మమూర్తి వరయ మానవమాత్రదేహంబుతోడ
విశ్వవిశ్వంభరాభారవిదళనంబు, సేయఁగాఁ బుట్టితివి కాదె శిష్టచరిత! 241

కం॥ నీజాయాగర్భంబునఁ, దేజోనిధి పద్మభవుఁడైనదివ్యకుమారుం
డాజానుదీర్ఘబాహుం, డోజం జనియించె సమయమూహింపు తగన్ 242

కం॥ అనిపిన్నక్క వచించిన, విని నాయుఁడఖిలశాస్త్రవిదులన్ రాఁబం
చిన దైవజ్ఞులు వేదాంతనితాంతజ్ఞాను లధికతత్పరమతులై 243

సీ॥ గణితశాస్త్రజ్ఞానకలితవాచస్పతిప్రతినిధియును పరబ్రహ్మశాస్త్రి
వివిధాధ్వరక్రియావిశేషసిద్ధాంతశోధకుం డచ్యుతసోమయాజి
న్యాయశాస్త్రద్వితీయాక్షపాదుఁడనంగఁ దేజరిల్లు స్వయంభుదీక్షితుండు
అపరవైయాసనానాపరిమితాగమార్థవిదుండు శంకరరామసూరి
యఖిలగుణవేది యజ్ఞసూర్యావధాని, మొదలు గాఁగలవిద్వత్సమూహ మెలమిఁ
బయనమైరాఁగ విప్రసంఘంబుతోడ, నెదురఁ బొడసూపె వారికి నీశ్వరుండు 244

కం॥ తనువున భసితము దర్భా, సన మంసమునందుఁ జేతజపమాలిక వ్రే
లను దర్భముద్రికము వీనులకును గాంచనరత్నమకరకుండలయుగమున్ 245

తే॥ వెలయఁ బొడసూపినట్టియవ్విప్రవరుని, గాంచి నతి సేయఁదా "నమస్కార"మని చెు
"మీపురం బేది" యన్న "మా కాపురంబు, కుంఠమెప్పుడు లేని వైకుంఠపురము" 246

కం॥ అని చెప్పినయి యావిప్రుని, మనలోఁ జేర్చుకొని రాజమందిరమునకున్
జనవలయు ననుచు వారలు, జనితోత్సాహమున రాజసభఁ జేరుటయున్ 247

తే॥ వారిఁ గనుఁగొని యాసభవారలెల్ల, మ్రొక్కి తగుపీఠములు వెట్టి మోడ్పుగేలు
దోయితో నుండ నా బ్రహ్మనాయుఁడనియె, మధుర వాక్యంబులలర బ్రాహ్మణులతోడ

కం॥ పండితపదాంబుజములకు. దండనమస్కారములు మీరు దైవజ్ఞులుగా
నుండుట వేడెద నేఁడీ, చండకరుండుదయమైన సమయమునందున్ 249

తే॥ ఉవిదనీశాఁడు బూర్ణచం ద్రోపమానుఁ, డైన తనయుండు పుట్టె ధాన్యమున లగ్న
కాలమరయుఁడు శిశు, వెంత కాలముండుఁ, జాతి చెప్పంగవలయు మీ మోమోటము డిగి

మ॥ అనినన్ విప్రులు లగ్నకాలము ముహూర్తాధీశ తారాబలా
ది నిగూఢగ్రహకూటముల్ వెదకి సందేహంబు దోపంగ నా
ననముల్ వంచి యథార్థమాడఁగ రసజ్ఞల్ రాక నిశ్చబ్దులై
నను నాయుండు అతిభక్తి నిట్టనియె విన్నాణంపువాక్యంబులన్ 251

కం॥ ఉన్నదిగా నున్నదిగా, కన్నది తానగునె? యున్నదైనను మీకీ
విన్నదన మేల? మీమది, నున్నది చెప్పుఁడటన్ననురువాక్ఛతిరిన్ 252

కం॥ మాయా బ్రాహ్మణుఁడిట్లను, నాయుఁడ! వినుమేను బహుదినంబుల నాడన్
జేయుల? సర్వవిద్యలు, నాయవిగా కితరవిప్రనకు వశమగునే? 253

తే॥ చెన్నుదీక్షితుఁడను పేరు గొన్నవాఁడ, జనపతులయిండ్ల డింభకజాతకములు
పెక్కు లిఖియించినాఁడ నందొక్కటైన, వితథమైనది లేదు పృథ్వీతలమున 254

కం॥ విను చెప్పెద నాయుండ! నీ, తనయుని జన్మ క్షఫలము దాచక విద్వ
జ్జనములు వినఁజిత్తమునను, ననుకూలంబేని సందియం బుంచకుమీ 255

ఆ॥ గండమొకటి యైన గడఁగి చెప్పఁగవచ్చు, నంగవికలుఁడైన హాని లేదు
స్వజనపరజనైకసంహారమృత్యువౌ, స్త్రాగ్రనిహితమండలాగ్ర మితఁడు 256

కం॥ కాన బుధవరులుమీతోఁ, బూనివచింపంగ బుద్ధిపోఁగక యన్యో
న్యాననములుచూచుకొనుచు, మౌనంబుననుండి రలుకు మనములఁబొడమన్.

చం॥ పతులను భృత్యులన్ హితుల బంధుజనంబుల మిత్రులంజమూ
పతులను వీరనాయకులఁబంతిపుమన్నెల భూమిభృత్సురో
హితుల నితంబినీజనుల నిందఱఁ బ్రోవఁగఁజూచితేని నీ
సుతు నెడఁజేసితత్కరుణఁజూడుము తక్కినవారినందఱన్. 258

కం॥ కాదేని వీరినందఱి, భూదేవికిబలియొనర్చి పుత్త్రుని నీ
చేదోడు గాఁగ మనుపుము, శ్రీదయితుని మాటగా వచించితి నుమ్మీ. 259

కం॥ ఇందులనందియుముండినఁ, గొందలమందక వినీతికోవిదుల సుధీ
బృందముల నందఱను నీ, కందువలందముగ నడుపు గాంభీర్యనిధీ! 260

ఆ॥ పాపసుదయమొందెఁ బదునాలుగవయేటఁ, జెన్నకేశవుని ప్రసిద్ధిదొలఁగు
భూమిఁబుట్టినట్టి ధూమకేతువితండు, గాని పుత్రకుండు గాఁడునీకు. 261

తే॥ అనుచుఁబల్కినమాయాధరామరేంద్రు, మాట చెవినాటవిని నిరాఘాటఫణితిఁ
బూని పనిబూని కన్నమనీనిఁబిలిచి, పుణ్యపాపంబులుడిగి దాక్షిణ్యమెడలి. 262

కం॥ అప్పిన్నబాలునటకున్, దెప్పించి సభాస్థలమున దివ్యాయుధముల్
గొప్పఫలంబులు నిరుదెసఁ, గుప్పలు గాఁబెట్టి డింభకుని నందునిడన్. 263

కం॥ బాలుఁడు కరపదముల ఫల. జాలముఁబోఁదన్ని పొసఁగి చర్మకృపాణా
ద్యాలోలసాధనంబులు, కేలంగొనఁబోవఁదండ్రి ఖిన్నాత్ముండై. 264

ఉ॥ "కన్నమదాస! నీవుచని కమ్మరిచేనొకమందసంబులో
హోన్నతకర్మదార్ఢ్యతల నొప్పరచింపఁగఁజేసి దానిలోఁ
జిన్నికుమారునుంచి పెనుచీకటివేళ మహార్ణవంబులోఁ
గ్రన్నన వైచిరమ్ము మిదిగాదనఁగూడదు సుమ్ముపుత్రకా!" 265

కం॥ అని నాతోఁడానతిచ్చినఁ, జనికన్నసునీఁడు మందసము కమ్మరివాఁ
డినుమునఁజేయఁగ నా చే, సిన పేటికలోననునిచెఁ జిన్నికుమారున్. 266

ఆ॥ జనని పుత్రుఁ జూచి చన్నులు చేపంగ, పగలఁ బొగిలి మిగుల దిగులుఁ జెంది
మూర్ఛమునిఁగియున్న ముద్దియలొకొంద, అబల నూరడించి రక్షాభంగి. 267

కం॥ ఆ పేటిలోనఁ బోత్రిక, లోపిసగతిఁ బఱచి శిశువు నుంచి విగతసం
తాపుండై "యోతాంబిక, కే పాపపు దైవ మిచ్చె నిట్టి కుమారున్" 268

ఆ॥ అనుచుఁ గొంతవంత నాత్మలో నిడుకొని, మిగుల నక్షత్రు నాజ్ఞ మీఱలేక
చన్నుఁ బాలగిన్న చిన్ని బాలకు నొద్దఁ, జేర్చి నుంచ సంబుఁ జేఁకరించి. 269

కం॥ "ఏతాంబిక కేఁ బుత్రుఁడ, నై తగఁ బూజింపనై పతి" యనుచు వనో వే
గాతిశయంబునఁ దాజని, వీతభయుండగుచు నొక్క విటపను చెంతన్. 270

తే॥ "అకట! వరిసింగ పాశును నకరకంటి, నశుమః బరమేష్టి యీచిన్ని బిడుత సమయ
వాసెనో కాక వాపోవఁ డోసగిలఁడు, చూటివకైన నిచ్చోట్లఁ గానరావచ్చు"

కం॥ అనిమందసమూఁతరయం, బునఁ బుచ్చు ను నిక్కశంకప్రాణ్ణను దాంతుం
డన నొప్పియున్న బాలకుఁ, గనుగొను చుఁ దంగఁ గావుకావున నేడ్చెన్. 272

కం॥ వాపోవు చిన్ని కొమరుని, జేపట్టి నిజాంకతలముఁ జేర్చి తదంత
స్తాపితవాదుగ్ధంబును, వేపోసెం గొన్ని నోటఁ బ్రవేలిడి కరుణన్. 273

ఆ॥ పాలువోసి శేడ్క బాలుని వదనంబుఁ, జూచి జాలిమాలి చొక్కి శోక
మాపలేక యేడ్చెఁ "బాపపు దైనంబు, ఇట్టి యూజు నేల యిచ్చె" ననుచు. 274

సీ॥ ఓ చెన్నరాయ! నే నీ చిన్నతమ్ముని బాయుంగఁ జాలు నుపాయ మేది?
దైవంబు ధర్మంబు దప్పి వర్తించిన ముగ్ధుఁ దూరరే? మురవిచ్ఛేది!
దూషింప భూషింప దురటిల్ల వెంటటి మానహీనుండవో? మధువిరోధి!
"సంతాన మొసఁగఁగఁ జాల నే" నని మున్నె చెప్పిన నీకేమి తప్పు గల్గు?
"మంచివాఁడ" వనిన మన్నింప వింతటి, సూరిచిత్తుఁడవు! నిగూఢభావ!
బలిని దానమడిగి భంగపెట్టిన నీవు, వామనత్వ మొందవా? ముకుంద! 275

ఆ॥ నన్నుఁ బెంచుకొన్న నాయన కీముద్దు, కొడుకు మున్నె పుట్టఁగూడ దెట్టు?
అట్టులైన నీ మహామోహవారాశి, మునుఁగకుందుఁ గదవె? చనువులేక. 276

వ॥ అని దుఃఖింపుచు. 277

సీ॥ "కన్న! మనీషతి కారుణ్యభావంబు దోపంగ బాలుని గాంపుఁ జూచి
యీచిన్ని పాపని నో చెల్ల! జలధిలో వేగంపమున వైతు నెట్టు పోగు
నధిపునాజ్ఞకు నెట్టులడ్డకట్టెదు వాఁడు? దొలగిపోవంగ శక్తుండె కామి
మార్కండు నైచంపి మునసినే నెన్నాళ్ళు బ్రతుకంగఁ గలవాఁడ? బాడి దప్పి"
యనుచు విలపించుచుండ నయ్యర్ధరాత్రి, పరవి జంద్రోలిలోఁ బాపసానిగతులఁ
జొక్కి సుఖనిద్రఁ జేసి పెంపెక్కి ఖడ్గ, హస్తుఁడగుచును బేర్నా యుఁడరుగుదెంచె

కం॥ అరుదెంచి శోకకారణ, మరయఁగ లే "కేను హోవనాంతరమున భూ
చరదుష్టగ్రహచయాభీ, కరనాదం" బనుచు నిశితఖడ్గకరుండై. 279

ఉ॥ శౌర్యము బాహుగర్వము నిశాతకృపాణము తోడుగాఁగ గాం
భీర్యసమగ్రుఁడై సమరభీషణవేష మెలర్ప నున్నతో
హార్యగుహాంతరాళముల నట్టు ప్రతిధ్వను లొప్ప భూమిభృ
ద్ధైర్యుఁడు సింహగర్జనయుతంబుగ చే పరువెత్తి వచ్చినన్ 280

ఉ॥ కన్నవతీస్మహార్ధ్వనికి గంపితుఁడై యకలంకసత్వ సం
పన్నుఁడు గాన ఖేటకకృపాణములన్ ధరించి వీరజ
ర్జోన్నతిసింహగర్జనము లుద్ధురభంగి నొనర్చి కిన్కతోఁ
బన్నగరాజుఁ బోలిన కృపాణము ద్రిప్పి మెఱుంగు చూప్పనన్ 281

కం॥ ఉక్కు సెడక పేర్చుఁడు త, త్తుక్కునఁ దత్ఖడ్గదీప్తులును గర్జనలున్
బిక్కటిలఁ జూచి "నీఁడొక, రక్కసుఁ" డని తలఁచి పేరురమ్మున మోదెన్ 282

ఉ॥ మోదిన ఖడ్గధార పరిముంటి సమానముగాఁగఁ జూచి ని
ష్ఖేదతఁ దత్కరస్థమగు ఖేటము చూర్ణము సేయఁ గోప సం
పాదితవిక్రముండై భటుని చర్మకృపాణము లింతలింతలై
మేదినిఁ రాలఁగాఁ జదిపె మిక్కుటమైన కృపాణధారచేన్ 283

కం॥ వాలుం బలికయుఁ బోడిమై, రాలినఁ గన్నను మహోగ్రరభసంబునఁ ద
త్కాలంబు ముష్టిహతి చేఁ, దూలించిన నెలమ చలితసోపానరుండై 284

వ॥ తనతురగంబు కన్నను దానుశకభేముఖంబు చేసి యాఱ్ప న 285

ఆ॥ ఖడ్గమెత్తునపుడు కన్నమ దనరెతి. బలువు మిగులఁ జూపఁ దలఁచి యుగ్ర
నారసింహమూర్తి నా నొప్పి యాలీఢ పాదమెసఁగనిల్చి పటుగయానున 286

సీ॥ చంద్రఖండముమూరల భైరవఖడ్గంబు నారుమూరలకంచుకటరిగ దనర
సవ్యాపసవ్య ప్రశస్త పదన్యాసముల పోటుజూపుచు మొనసినసుపఁ
బేర్నెఁడు వాజిపై దుర్నివారణవృత్తిఁ బొలిచి తత్ప్రహరణంబులకుఁ దొలఁగి
కాత్షేయకంబునఁ గడగి వ్రేసినవ్రేటు దప్పించుకొని వసుంధరచలింపఁ
దెదరిపదఘట్టనలఁజాలు చెట్లుపొదలు, కనవుకంటకములుధూళిగాఁగ నుభయ
వీరులాండ్రొరుపోరి రుద్రవృత్తి మెఱసి, శల్యభీముల బోలి దుస్సహాతరమున. 287

వ॥ అప్పుడు పేర్నెఁడిట్లనియె 288

కం॥ అక్కజమునీవునాతో, నెక్కటికయ్యంబుసేయ నేతెంచితి వీ
దిక్కునరాత్రిఁజరించెదు, రక్కసుఁడవొ? కాక ఖేచరతనూజుఁడవో? 289

తే॥ నిజముదెల్పుమటన్నఁ బేర్నినిమాట, విని వితాకునఁ గన్నను వినయఫణితిఁ
బలికె నచ్యుతు నపరరూపంబనంగఁ, దోఁచునాయుని నయనపుత్రుండ నేను. 290

కం॥ కన్నమనీమనినాపే, రెన్నడు రిపువీరులనామ మేమందురు నా
కున్నట్టులానతిమ్మన "నన్నాయునితమ్ముఁడనుచు నన్నమ్ము మొగిన్" 291

మ॥ అని పేర్నెఁడువచింపఁ గన్నను తదీయాంఘ్రిద్వయిన్ వ్రాసి "మో
ఘనపుణ్యోదయ! నీస్వరూపమెఱుంగంగాలేక యజ్ఞానినై
జనితామర్షముతోడఁ బోరితి నపస్మారున్ ననుం బ్రోవు పు
త్రునిచేతన్ జనకుల్ సహింతురుకదా! దుర్దాంతశాంతాకృతిన్" 292

కం॥ అనవిని పేర్నెఁడాదర, మునఁగన్నమనీనిఁజూచి మోదంబున నో
తనయాగ్రేసర! నీయెడ, ననుకూలము కాక భేదమున్నది కలదే? 293

వ॥ అనిమఱియునిట్లనియె 294

కం॥ నడిరేయి నొంటినీ విక్కడికేటికివచ్చితింక గ్రన్ననునాతో
విడఁబుచ్చి తెల్పుదాచక, కడువడినన నధిపుతోడఁ గన్నమపలికెన్ 295

తే॥ అధిప! వినుమింక నాయునియగ్రమహిషి, యైతనీల్లాడఁ బూర్ణశశాంకమూర్తి
తనయుఁడుదయించెదల్లగ్నధర్మమెంచి "గండమునఁబుట్టె"ననుచు విప్రుండు దెల్ప.

కం॥ హారుమంజిమ త్రియంబుల, నరుమంజిమఁగూర్చినట్టి యొకగద్దియపై
గరిమంబెలఁగి వసింపుము, గర మంజలిసేయు నబ్ధిఁగని హరి పల్కెన్॥ 79

కం॥ భవదాలాపము వనిశము, జనదాటము మేము సిద్ధసంకల్పుఁడ! యో
యువదాతకరజనక! తేఁకువ నీకిఁక సేమివలయుఁ గోరుమటన్నన్॥ 80

ఉ॥ "ఇచ్చినమాటఁదప్పకరహిన్ గరుణింపఁగ విన్నవించెదన్
ముచ్చటయింక నొక్కటి యమోఘరతిన్ హరి! నీవు పెద్దకో
వచ్చి శుభక్రమంబున వివాహముఁ గైకొనుదాఁక వీకతో
నిచ్చట మద్గృహంబున నె యిందిర నిల్వ ననుగ్రహింపుమా।" 81

ఆ॥ అనుచు విన్నవింప ననుచు నెమ్మనమునఁ గలుషకంటకేఁ జూచి నలువతండ్రి
"యుచితమెంచి జలధి రచితవాక్పద్ధతి, విను" మటంచు ప్రీతి ననుమతింప॥ 82

కం॥ గురుప్రియమును వరునయమును, బరిణయనముచితము నెంచి భావంబలరన్
సిరియును సమ్మతిసేసెను, శరధి మనోరథము లెల్లఁ జర్పింపంగన్॥ 83

వ॥ అప్పుడు,

చ॥ పగడపుసిర్కికోలలును బంగరుచట్టము జాతినీలపుం
బొగడలు వజ్రపట్టికలు ముత్తెపుఁగుచ్చులు గెంపువాతెరల్
పగటుగమించఁగాఁ దగుటుపచ్చలపల్లకి శౌరిపంపునన్
మగువలు దేర శ్రీరమణి నాధునిఁ జూచి యథోచితంబుగాన్॥ 85

ఉ॥ ముచ్చటగా నొయ్యారమున ముద్దులుగుల్కుచు నానతాస్యయై
యొచ్చెమొకింతలేని వినయోక్తుల "నచ్యుత! పోయివత్తున
న్నెచ్చుగఁ జిత్తగించి సెలవి"మ్మన విష్ణుఁడు సమ్మతించెఁదా
నచ్చెలి చెల్వమొప్ప మదినచ్చిన నొత్తినపోల్కి గీల్కొనన్॥ 86

మ॥ తనునీరీతిః జతుర్భుజుండనుపఁ బద్మాకాంత శంఖాద్యనం
ఖ్యనినాదంబులు కంచుకీధ్వను లెసంగన్ బల్లకి నెక్కి యం
గన లిర్వంకలఁ జామరంబు లిడఁగా గంధర్వమేళంబుతోఁ
జనుదెంచెన్ గురుమందిరంబునకు నుత్సాహంబు సంధిల్లఁగాన్॥ 87

తే॥ సురనదీమణి యపుడు భూసురవయస్యుఁ, సవతులును దాను సరవిఁ దా సవతులందు
మహిమలందును సౌందర్యమహిమ దనర, నెదురు లేనట్టి శ్రీకాంత నెదురుకొనియె॥ 88

కం॥ పరమాణిమనుద్యోతిత, వరమాణిక్యములు పసిఁడి వైచుచు నెదుటన్
సిరి రాణింపఁగ నప్పుడు, హరి రాణికి ముత్తియంపుటారతు లొసఁగెన్॥ 89

తే॥ పల్లకీ డిగి యారమాపల్లవాంఘ్రి, దండనొక కీరవాణి కై దండఁ బూన
మందహాసంబు వదనసీమం దలిర్ప, మెల్ల నే వచ్చె నసురారి మెల్ల నిగుడ॥ 90

కం॥ "సల్లాపంబుల సతులల, సల్లాలిత్యముల నెనఁగు సవతులలో నే
తల్లీల నీక తగునో, తల్లీ"! యని సురనదీమతల్లికి మ్రొక్కెన్॥ 91

కం॥ నీతల్లిని నేనా! మఱి నాతల్లివి నీవు కరుణ నను రక్షింపన్
నాతనయవైతి వోయబ్జాతనయన! నేఁడు నాదుభాగ్యము కతనన్॥ 92

మ॥ అనుచున్ గ్రక్కున నక్కునం బొదవి యత్యాసక్తి లాలించి య
య్యనిమేషాపగ తత్ప్రమోదమున మిన్నంటన్ సుధాంభోధియున్
దనయన్ గౌఁగిటఁ గ్రుచ్చి యెత్తుకొని యానందాశ్రువుల్ గ్రమ్మ నా
య్యన శుద్ధాంతముఁ జేర్చి పొంగె రమ హార్దౌచిత్యమున్ జూపఁగన్॥ 93

ఉ॥ ఈగతి మందిరంబునను నిందిరఁ జేర్చి యమందకందళ
ద్రాగము చేఁ గనత్కనకరాజివిరాజితహర్మ్యసీమలన్
సాగరరాజు గారవమునన్ బెనుపం గనుపండువై నలీ
లాగరిమంబుతో నవకళాకలనామతి నుండె బాలయున్॥ 94

తే॥ అంతనచ్చటి ముచ్చట నాసుధాబ్ధి, తనయ చందము నందము తగులుపఱచి
మదికి నెక్కువమక్కువ కుదురుకొల్పి, గరుడవాహనుఁ డివ్విధిఁ గ్రిందుకొనుచు॥ 95

చ॥ తగ జను లెచ్చరింప నుచితంబు లొకానొక రీతిఁ దీర్చి మో
హగళితధైర్యుఁడై యతిరహస్స్థితి కేళిగృహంబుఁ జేరి యం
దగరుసుగంధధూపములు నంబుజరాగకలాపదీపముల్
నిగుడఁ దదీయలక్ష్మి శుభశీల నెదుర్కొని యుచ్చ మెచ్చుచున్॥ 96

కం॥ వననృపతి మాధవునిఁ జూడఁ గనుచు నివాళించవైచు గమకపుజాళ్వా
పనిచేయుచుండువనితల, యనువున నెల్లెడలఁ బంతుటాకులుడుల్లెన్. 106

మ॥ చెలిమిన్ జైత్రవిభుండు రాఁగని వనశ్రీ యుత్సవారూఢి ఘూ
ర్జిలనెక్కొల్ప నపారదీపకళికాశ్రేణీవిభూతిన్ సము
జ్జ్వలమై లేఁజిగురాకుగుంపు లరులన్ వర్తిల్లె నగ్రంబులన్
విలసత్కజ్జలధూమమాలికలటివిన్ దేఁటు లాటాడఁగన్. 107

మ॥ సురభిప్రాజ్యవనప్రజోర్వి నతసీనూనార్ధచంద్రాలిఖా
స్వరశ్రీప్రష్టమి మాధవుండు ప్రథవింపంగాంచి యత్యుత్సవాం
కురముల్ మోములనందడింప భ్రమచేగోపాంగనల్ గూడి యా
డిరివ్రాఁదే సెవసంతముల్ గురిపి వృష్టిం గీతముల్ పాడుచున్. 108

కం॥ వాయూగతి లతలు నృత్యము,సేయ వసంతుండు మెచ్చి చిగురాకులఁ బూల్।
వేయ నవిదానుబేర్కొని,కోయునువర్తం చమూడిక్కఁ గోవెలపల్కన్। 109

చం॥ చతురసమీరకృష్ణుడు విశాలవనిన్ యమునాతటిన్ లతా।
వ్రతవరగోపబాలికల వస్త్రదళాంశుకముల్ హరింపఁ దా।
ప్రతతి వినమ్రభావమునఁ బల్లవహస్తము లెత్తి మ్రొక్కుచున్।
గుతుకముమీర వేఁడుకొనెఁ గోమలకోకిలకాకలీధ్వనిన్ 110

తే॥ పుడమిఁ దమసంతతుల నెల్లఁ బ్రోవఁ జూచి,యలవసంతుని సురభికీర్త్యంకురములు,
భూషణములుగ శిరసునఁ బూనునోజఁ, బూచె నుద్యానకాననభూజరాజి 111

ఉ॥ పైకములార్చి పైకొనఁగ బల్లవసంగతిచేమదించి పల్
పోకలఁ బోవుచున్ బ్రథమపుష్పిణులౌలతికూనలన్ దదుద్రే
కముఁ జూడఁదోషమని ప్రీడనునా రహి జాతికొమ్మ లా
త్మాకులమందనట్టు లెకదా! మరిసాధ్వులవర్తనంబిలన్. 112

మ॥ మధుఁడిచ్చెన్ శుకసంతతుల్ దనను నుతింపన్ దొండపండ్లున్ రణ
న్మధులిట్పంచమశబ్దవంతులకుఁ బున్నాగంబులన్ బువ్వు లు
ర్వి ధరిత్రీశులయొప్పు లిట్టివె "యపాత్రే పాత్రతాబుద్ధి" యన్
బుధవాక్యంబదిదప్పరాదని వనిం బొల్పొందఁ దద్భావముల్ 113

చ॥ క్రమమున నసోయగంబు మగటాగోలుసుల్ దలిఁచమ్మితూంక్షరయో
జ మెఱయ వాంఛచే మెఱయుజక్కవజోళ్ళనఁజాలుకోళ్ళఁ జె
న్నుమిగిలి తాలిమిన్ దనమనోగతితోఁ దులఁదూఁగు తూఁగుమం
చమువవసించుచక్కవలఁ జక్కరపిల్లునితండ్రి సొక్కఁడున్॥ 97

మ॥ మదిలోనాటిన నాటిమోహ మిగురింపన్ జూపునల్గోపులన్
జెదరందోర్కఁగఁ గాంచనాంబరుఁడు గాంచెన్ జెంగటన్ జంద్రికా
స్పదశోభాతతకుడ్యసీమ రహిమించన్ భద్రపీఠద్రిద
ర్పదశత్కాంతికలాపమున్ లిఖితచిత్రశ్రీపతీరూపమున్. 98

వ॥ కనుంగొని యనంగశరుఁ డనంగునంబెనంగు నంతరంగంబున. 99

చం॥ కనుఁగవడంబు ముద్దులమొగంబున గీల్ జెసగొప్పిదంబు నం
గనకటిసోయగంబు లలిఁ గందక కుందక శక్తియుక్తులన్
వనజములన్ దదీయరిపు వానివిరోధిని వానివైరి నే
ర్పునవిదళించి త్రుంచి నెఱపోఁడిమి మాన్పుచుఁ జట్టఁ బెట్టవే. 100

వ॥ అనికనుమరుకొని 101

చం॥ తమిఁ జితేంద్రిరఁగాంచుచున్ యువతిగీతప్రౌఢి చేఁ దద్గుణౌ
ఘములాలింపుచు శౌరియూఁటఁగనన్ "గన్గొంటివే వింటివే
కమలానందముఁ జెందె నీకనుగవన్ గర్ణద్వయిన్ శ్రీవిలా
సముసంధిల్లె" నటంచుఁ దత్ప్రియవయస్యల్ కేరడంబాడఁగన్. 102

కం॥ తారాగధైర్యుఁడై హరి, యేరాగము సొంపుయుని మృగేక్షణలనిరన్
శ్రీరాగమెతనకింపను, మారాధ్యణితాస్త్రధూనమానసుఁడగుచున్. 103

కం॥ ఆవానవవైభవహృద. యావాన తదీయరాగమరసి వసన్తశ్రీ
దేవిపులకించెననఁ జై, త్రావిష్కృతిఁ జిగురుమొలచెన తతిఁ దరులన్. 104

చం॥ "ఘనతరులార! మాసఖుఁడు గంధవహుండు భవత్ప్రియావలో
కనమున నప్పగాఁగొనినగంధసుగంధములిత్తుమీకు నే"
ననుచు మధుండు మేకొనిన నయ్యథమర్ణుని పూర్వపత్రరా
జినొసఁగుకై వడిందోఁడఁగ జీర్ణదళంబులు భూమిజంబులన్. 105

కం॥ వననృపతి మాధవునిఁ జూడఁ గనుచు నివాళించవైచు గమకపుజాళ్వా
పని చేయుందగు వనితల, యనువున నెల్లెడలఁ బంకుటాకులు నుల్లెన్. 106

వ॥ చెలిమిన్ జైత్రవిభుండు రాఁగని వనశ్రీ యుత్సవారూఢి ఘూ
ర్ణిల నెక్కొల్పె నపారదీపకళికాశ్రేణీవిభూతిన్ సము
జ్వలమై రేఁజిగురాకుగుంపు తరులన్ వర్తిల్లె నగ్రంబులన్
విలసత్కజ్జలధూమమాలికలతీవిన్ దేఁటు లాటాడఁగన్. 107

మ॥ సురభిప్రాజ్యవనప్రజోర్వి నతసీనూనార్ధచంద్రాతిభా
స్వరశ్రీప్రాష్టమి మాధవుండు ప్రథవింపంగాంచి యత్యుత్సవాం
కురముల్ మోములనందడింప భ్రమచేగోపాంగనల్ గూడి యా
డిరిపూఁదేనెవసంతముల్ గురిపి వృష్టిం గీతముల్ పాడుచున్ 108

కం॥ వాయూగతి లతలు నృత్యము సేయ వసంతుండు మెచ్చి చిగురాకులఁ బూల్।
వేయ నవిదానుబేర్కొని,కోయనువర్తంచమమాడ్కిఁ గోవెలపల్కెన్। 109

చం॥ చతురసమీరకృష్ణుఁడు విశాలవనిన్ యమునాతటిన్ లతా।
వ్రతవరగోపబాలికల వస్త్రదళాంశుకముల్ హరింపఁ దా।
ప్రతతి వినమ్రభావమునఁ బల్లవహస్తము లెత్తి మ్రొక్కుచున్।
గుతుకము మీర వేఁడుకొనెఁ గోమలకోకిలకాకలీధ్వనిన్ 110

తే॥ పుడమిఁ దమసంతతుల నెల్లఁ బ్రోవ జూచి,యులవసంతుని సురభికీర్త్యంకురములు,
భూషణములుగ శిరసునఁ బూనునోజఁ, బూచె నుద్యానవనకాననభూజరాజి 111

ఉ॥ పైకములార్చిపైకొనఁగ బల్లవసంగతిచేమదించి పల్
పోకలఁ బోవుచున్ బ్రథమపుష్పిణులౌలతకూనలన్ దదుద్రే
కముఁజూడదోషమని ప్రీడనునా రహి జాతికొమ్మ లా
త్మాకులమందె నట్టు లెకదా? మరి సాధ్వులవర్తనంబిలన్. 112

మ॥ మధుఁడిచ్చెన్ శుకసంతతుల్ దను నుతింపన్ దొండపండ్లున్ రణ
న్మత్తఘులిట్లంచమశబ్దవంతులకుఁ బున్నాగంబులున్ బువ్వు లు
ర్వి ధరిత్రీశులయొప్పు లిట్టివె “యుపాత్రేపాత్రతాబుద్ధి”యన్
బుధవాక్యంబదిదప్పరాదని వనిం బొల్పొందుఁ దద్భావముల్ 113

అహో! పాండిత్యము. అహో! శిల్పిశాస్త్రము చదువుదురున సము
దనో నమ్మనో యని మనవా రదేని ప్రమాణ ముదాహరించుటలో నర్థానుసర్త
నియుం బ్రకరణమనియు నెన్నియో విధములుంగురు. అవి తీసి చూచునపుడుఁ
బ్రథమ మాగ్రంథ మెందున్నదో యడుగు. గ్రంథమందినదర్శిత్వాభావమునందు టౌ
తెలుసుకున్న. ఇన్నియు నుండిన వారువ్రాసిన ప్రమాణమునందు టత్యంతాభావము.
ఇట్టిపరిణామములచే మనవారిపూర్వులు తమ కాచారిశబ్దమును స్వీకరించుకొని యుం
డిరి. ఇప్పటివారికిఁ గూడ పాలిమువుట వేదనో నేమో? పైన జూచినట్టి పుట్టినది
శ్లో॥ మంత్రవ్యాఖ్యాకృదాచార్యః॥ మంత్రమనఁగా: కల్పసూత్రాదిపఠితమైనవేదము.
దాని నర్థానుసరణము చేయుంచి తత్ప్రవ్యాఖ్యానము చేయువాఁడు. ఆచార్యుఁడనంబడు
ను. ఆచారం గ్రాహయతీత్యాచార్యః॥ ఆచారమును గ్రహింపఁజేయువాఁడు. శ్లో॥
ఉపనీయతు యశ్శిష్యం వేదమధ్యాపయేద్ద్విజః। సాంగంచ సరహస్యంచ తమాచార్యం ప్రచక్ష
తే॥ అని మనువు సామాన్యముగా చెప్ప జన్మికి మంత్రమునుపదేశించి తాత్పర్యా
ర్థములనుగురునో వారు వారి కాచార్యులగుదురు కాని యున్యులుగా నేరరు ప్రప్రథమ
మీయాచార్యశబ్దముచే సర్వ[illegible]లకు [illegible]బడినవారు శంకరులు. వారు దుర్మతధ్వాం
తప్రచండభానులై సంసారపంకనిమగ్నులగు సర్వజనులనుద్ధరించుటకు సన్న్యాసాశ్ర
మమును స్వీయున్నవాటనికలజగద్గురువులు గా! అనుపేరు భూషులది స్వతంత్ర ప్రచారమున
కై చతుష్పీఠములఁ జగద్గురుపీఠములని [illegible] యుంచుఁ దమశిష్యులనిప్పి లోక
మునకు సదాచారబోధకులు గానుండ నియమించిరి. అందువలననే శ్లో॥ ఆచినోతిహిశా
స్త్రార్థా నాచారే స్థాపయత్యపి। స్వయమాచరతే యస్మాత్తస్మాదాచార్య ఇష్యతే॥
అనునార్యోక్తిప్రకారము పీఠస్థులకుఁ బరంపరగా నాచార్యశబ్దము వచ్చుచున్నయది.
పిమ్మటఁ గొంతకాలమునకు మధ్వరామానుజు లీమతస్థాపనమునకు మఱి రెండు మతములు
పెట్టి శంకరులవలెనే మతాచార్యులైరి. కావున ద్వైతులకు మధ్వపీఠస్థు లాచార్యు
లును నద్వైతులకు శంకరపీఠస్థు లాచార్యులును విశిష్టాద్వైతులకు రామానుజపీఠస్థు
లాచార్యులును గాని మఱియొరు లేరు కాగలరు. ఐతే మధ్వరామానుజులలోఁ బీఠస్థు
లకే కాక యుండలేని నాచార్యశబ్దము వాడుకలో నుంచియున్న యది. వారిలో న
ద్వైతులవలెఁగాక పలుమంది యుపదేష్టలై స్వమతాచారప్రకారము జనులఁ దప్తశం
ఖచక్రాదిచిహ్నితులంజేయుచు వారిచేఁ బూజలుపడియుచు నాచార్యులని పిలువఁబడు
చుండిరి, అట్టివారును బీఠస్థులవలెఁ దమవద్దనుపదేశమును బొందిన తత్త్వజ్ఞుల ప్రొఫెల
కేగి తఱచు సత్కృతులనుచుండుట సర్వజనప్రత్యక్షము. పలుమంది యీరీతివ్యవహా
రించుచుండుటచేఁ బరంపరగాఁ దమ్మశిష్యులకందరికి నయ్యాచార్యశబ్ద మనుభవింపుచు

న్నది. అయ్యంగారుశబ్ద మీయాచార్యశబ్దమువలె బహ్యాశాసనమై దక్షిణదేశపు వైష్ణవులవాడుకలోనున్నయది—ఇట్లే పూజనీయులు గానున్నవారిని గొందఱు భక్త్యతిశయముచే నయ్యగారనియుఁ బిల్చుచుందురు.---

ఇఁకఁ దఱచులోకమునవతిఁజేసినవారు రాయఁడనియు నగ్న్యాధానము జేసినవారు దీక్షితులనియుఁ బిలువఁబడుచుందురు. వాస్తవమునకు జ్యోతిషము చదువుకొన్నవారు జ్యోతిషికులగుదురు కాని యట్టివారు గ్రామ్యులచే జోస్యులనియే వాడఁబడుచున్నారు. పూర్వము భాట్టప్రాభాకరాదిమతము లుత్తరదేశమున మిగుల వర్ధిల్లుచుండెడివి. తన్మతావలంబకులకును శాస్త్రులయందనన్యప్రజ్ఞఁ గలిగిన మహానుభావులకును భట్టశబ్దము వాడుకలోనుండియుండెను. ప్రస్తుత మావాడుక చాలవఱకు తగ్గిపోయినది కాని ప్రాచీనుల పేరులు మాత్రము పరంపరగాఁ బెట్టుకొనుచుండుట నాచారము కొన్నిచోట్లఁ గలదు. శెట్టిశబ్దము సంఘవైశ్యులచేఁ గొందఱచే ననుసరింపఁబడి ప్రకారము భట్రాజులసంబంధమైనది మాత్రము కాదు. ఇట్లు వారు ప్రస్తుతించినను లక్షించినను లేయుగుట కాధారము లేమియు నగుపడఁజాలదు. కంసాలుల యాచార్యశబ్దమువలె నిరర్థకములును నిర్బీజములును గాక బ్రాహ్మణుల పౌరుష నామధేయము విశేషార్థకములు సార్థకములు నైయున్నవి. ఇదియునుంగాక కంసాలులు తమకు గౌరవప్రశస్త్య మెక్కుడఁబోవునోయని యిట్టి యాచార్యశబ్దము నిందుకొఱకును స్థిరముగా నిలుపట్టుకొనివచ్చుచుందురు. బ్రాహ్మణులలో లేనివారికి లేనేలేవుకదా! ఆయుండఁగ నవారికైనను నొక్కబిరుదము ధరించుటకే వారికి భారమగుచుండును. అమరావతీ వాస్తవ్యులగు బ్రహ్మశ్రీ మల్లాది రామకృష్ణశాస్త్రులవారి కున్నంతకీర్తి వేదాంతశాస్త్రమందీమధ్యదేశమున మఱియొకరికిఁ గాన్పము. ఇట్టి మహావిద్వాంసు లగ్నిష్టోమము చేసినతర్వాత సోమయాజులనియే పిల్వఁబడుచున్నవారు. సోమయాజులని పిలుచువారు శాస్త్రులని కాని శాస్త్రులని పిలుచువారు సోమయాజులని కాని పిలువరైరి. రెండుబిరుదములును పిల్చుకొందమని వారికైనను వంతపట్టుదలలేదు. ఇట్లుండఁ బొమ్మరులోని "మాగులూరు నాగభూషణ" మనుకంసాలి మొదలు వ్యాసులాచార్యప్రకారమాచార్యబిరుదముఁ వహించి పిదప గణపతిపూజయో? పుణ్యాహవాచనమో? చెప్పుకొని ఘనాంతస్వాధ్యాయము వల్లించినవారిలా గవధానియై ప్రస్తుత మేమి చేసినోయేమో? దీక్షితబిరుదముఁగూడ ధరించుచున్నాఁడని వినికి. వెనుకనొకమారుపహ్రుతపరదారుఁడై పాతాళపేటికం బవ్వళించి యాజమానములు కాంగారవానవుంజేసినఁట. ఈబిరుదమందుకేవచ్చినదోయేమో? వీరువిశ్వబ్రాహ్మణులమని విజ్ఞాపించుచు నాచార్యశ

్రమున కానసమకుటమందు కారణ మొకింత వారిసిరి. ప్రపంచమున సమస్త జనులకును వస్తువాహనములను కల్పించుశిల్పి యొకటే యగునుగదా! మానవులకు పీటలు శిల్పులే? దేవతలకు విశ్వకర్మ యట్టిశిల్పి. ఈశిల్పసామ్యము చే విశ్వకర్మ కులోద్భవులమన్న చెట్టిమయూరము రొకటి ప్రపంచమున వీరికి గలిగెను, కాని నిజమునకు సోదిమాహాత్మ్యజాతిపురుషునకును గరణజాతి స్త్రీకిని బుట్టినరథకారగాతమే. విశ్వకర్మ కొక వేళను మనుమయాదులు తనయులున్న నుండురు గాక. ఇది తప్పి రంపరగా వచ్చిన జాతిమాత్రము కాదు. కాపున్నను పైనజెప్పిన శిల్పసామ్యము చే నట్లు భావించుకొని వైదికములకు నాతనియునూనప్రభావములు విని నకోలంది తత్సంజ్ఞలు గాన్య పపలెచుకొనుటయందు త్సాహపరులైరి, అట్లు యొప్పగోత్రపాట్లుపడి దానికి సంబంధించినట్లు ఋషులనియు నేమోయునిమయందను యిష్టముగవచ్చినట్లు కన్పుకొని వ్రాసికొనుచువచ్చిరి.

తమకు మూలపురుషుండని యొవనిని జెప్పుకొనుచుండిరో యతండు సర్వోత్కృష్టుండైనం గాని తమకు సర్వోత్కృష్టత రానేరదని యావిశ్వకర్మయే విరాట్టనియు స్వరాట్టనియుం బంచముఖుండనియు బ్రహ్మయనియుం దోంచిన ట్లెల్ల వ్రాసిరి. అందుమీంద నేం నుండాను విశ్వకర్మపోయి విశ్వబ్రహ్మ యే యైనది. ఇంతవఱకుం బనికినవారికును నేవర్ణములలోంగూడ మనదే యెక్కువ దని యుంచవలెనని ప్రయత్నించుచుండ సంశయము తుండను. అందుకు బ్రాహ్మణులకుం బ్రతి విశ్వబ్రాహ్మణులని తను రావెట్టుకొని నటించి పెట్టుకొనివచ్చెసి యావిశ్వకర్మ విశ్వబ్రహ్మ సంపదాన తనకు విశ్వబ్రహ్మ పూర్వము వంచుంచుకొని తమ బ్రాహ్మణత్వము నమర్థించుకొనిరి. వీరు దేశదేశములవారును గలిసి పెన్సన్సు సూపరింటెండు కర్తలిచ్చుకొని జనాభాలెక్కలలో విశ్వబ్రాహ్మణులని వ్రాయించుకొనం గలిగినందుకుం బ్రభుత్వము వారిచేం దమకు బ్రాహ్మణత్వము స్వీకరింపంబడినట్లు తలంచుచున్నవారు. కాని ప్రభుత్వము వారు తమంతటంగాని తమకుంగాని వ్యతిరేకముగ నడచి చెడి మర్యాములశిక్షింపంజాలరు కాని పులుముండికలిసి మొత్తవేసుకొన్న మాత్రముననే హీనకులజులు నెక్కువవారింజేయంజాలరు. అట్లు చేసినను గాదు హిందూదేవాలయములం బాడుచేసి హిందువుల మానముననం బ్రవేశించుటని బలాత్కారము వేసర్ణ ప్రత్యుల జేసి కాని వారలం దెగటార్చి దేశక్షోభము బొనర్చుటకుం బూర్వపు దుష్టమహమ్మదీయరాజులకు దగిపోయినది కాని సకలదేశంబులయందును సౌఖ్యలతలు వ్యాపింపంజేసిన యాంగ్లేయప్రభువుల రాజ్యమందా? యిట్టి కలవరములు.

సీ॥ షణ్మాసములకైన నసంతరిగ జేరగరాని కాశి ముణ్ణాళ్ళకే కాంచనయ్యె
వేయియామడమీంది వివిధవృత్తాంతముల్ గడియలోపలం జెవిం బడగనయ్యె

బలుదేశములపైజల్ బహుళభాగ్యముగల్గి వివిధశీలల నిట్లేలఁగనయ్యోః
బట్టికొంపలఁగూడఁ బ్రీతిపూరుషుండును సతతంబు సేపరుల్ చగునవయ్యో
నెట్టిపనికిని గష్టమింతేనిలేక, యుండ సాధవసామగ్రి యుండనయ్యొ
జనులభాగ్యవశంబున మనరాజ్య,మంతయును విక్టోరియావారి దయాలయుత తన.

ఉ॥ ఊపిరివోసి పీనుఁగుల నుర్విని మన్పుటచిప్ప నన్యమా
రేపనియైనఁ జేయఁగలయీ తెలిమోముదుసీమ్రిమూడ్కి నే
భూపతియేలఁగల్గఁబ్రజ బూర్ణసుఖాంబుధినోలలాడ వా
శీపతి సార్వకాలమును నిల్పుత రాజ్యము నిట్టివిస్ఫ్రక.

వీరిధర్మపరిపాలనమును వీరిసలవలోకులకుఁగలిగెడి సౌఖ్యమును వర్ణింపవలయునన్నఁ బెద్ద ప్రబంధమే కావలసివచ్చును. నది యప్రస్తుతము. కావున వీరిప్రభుత్వపు వైఖరిం దెలిపెడిపద్యములు ౪-౫మాత్రము పేర్కొన్నాను.

విక్టోరియానిర్యాణము. వడ్డాది సుబ్బారాయఁడుగారు.

సీ॥ అల దిగంతాలదాఁ బరఁగంటకుందించుతీవయున్నది మాకు నీవులేవు
గంట కాలావుడగడపుసౌఖ్యపు ద్రైలుబోర్డు వయున్నది మాకు నీవులేవు
ఖండాంతరముల శీఘ్రముగఁ జేర్చెడి ఘూమనావయున్నదిమాకు నీవులేవు
పాడుపల్లెలలోనఁ బానవగారిమా సీవయున్నదిమాకు నీవులేవు
హా! హిమాచలసేతుపర్యంతధరణి, మండలైకాధిపత్రిసామ్రాజ్యరాల!
శ్రీవిక్టోరియామహారాజ్ఞి! జనని! చనినదాన వే మహిఁబాసి స్వర్గమునకు.

శతావధానసారము, తిరుపతి వేంకటకవులు.

సీ॥ కొల్లలుఁ జావులు కొసరికొసరి భక్షణముసేయునరుల కష్టంబుగల్గె
ను ప్పెల్లదినముల మరుగుచునుండెడి చౌటపల్లెలఁ బంట చాలఁగల్గెఁ
దిరిపెమెత్తఁగ మాళ్ళుదిరిగెడి ద్విజులకు హెచ్చినపల్లకీ లెక్కఁగల్గె
నుప్పునూతులనీటఁ దప్పితీర్చికొనెడివారికెల్లను మంచినీరుగల్గె
గడియకామడలామడల్ గడువగల్గె, దీపులన్నియు జనులకుఁ దేలయ్యె
లీల నేరాణి జగతిఁ బాలించుచుండ. నట్టివిక్టోరియారాణి నభినుతింతు.

శతావధానము, కాశీ కృష్ణమాచార్యులుగారు.

తే॥ జొన్నకూళ్ళనుమ్రింగుట మన్నదయ్యెఁ, బూరికొంపలమాటయే పూజ్యమయ్యె
నాపర క్షేత్రములచేరె యుడిగిపోయె, నెలమిహాయిగలుగు మన రాజ్యమేలుచుండ.

2 చందవరం వెంకటకృష్ణయ్యగారు, కరణం, చందవరం.
3 దేవులపల్లి వెంకటనృసింహశాస్త్రిగారు, మండపేట.
4 కంచిభట్ల హనుమంతరావుగారు, బ్రాహ్మణకోడూరు.
5 గుదిమెళ్ళ రంగాచార్యులుగారు, కావూరు.
6 పెద్దిభొట్ల కృష్ణమూర్తిగారు రివిన్యూఇన్‌స్పెక్టరు, పెదనందిపాడు
7 కొండభోగి భూషణరావుగారు, చినకోంపువాడు.
8 చిల్లర వెంకటేశ్వర్లుగారు. వెల్లటూరు.
9 కాకుమాను కేశవరాయుడుగారు, కంట్రాక్టరు. యడ్లపాడు
10 రాయసం శ్రీరాములుగారు, గోవిందపురం.
11 వాసిరెడ్డి వెంక్రెయ్యగారు, చేబ్రోలు.
12 దేసిరాజు కామేశ్వరరావుగారు. ఆంధ్రభారతీనిలయము.
13 గుర్రం నరసింహంగారు, పొలస.
14 వెలిదెండ్ల సుబ్బారావుగారు, డాచేపల్లి.

బ్రహ్మశ్రీ జానపాటి పట్టాభిరామశాస్త్రిగారికి-
అనేక వందనములు - ఉభయకుశలోపరి -

మ॥ ప్రకటంబౌ భవదీయపత్రికగనన్ బట్టాభిరామాభిధా
నకవిగ్రామణి! చాలసమ్మదము స్వాంతంబందునన్ దోచె గో
రక యేపంపిన మీయుదారగుణ మారాయంచువర్ణించినా
డకలంకాశయు లస్మదీయులు సుధావ్యాహారు లార్యోత్తముల్

గీ॥ మంచిజేనుగాగ దోషజ్ఞులెంచుచుందు, రెంచుచుంద్రు రసజ్ఞులు
మంచినెప్పు, డందరికిమోదమొసగుచునన్నిగతుల, జెలగిమీపత్రిక
జగత్ప్రసిద్ధిగాంచె॥

కం॥ పట్టాభిరామకవి నీ పట్టైనసరస్వతికి శుభంబగుత దిశా
ఘట్టితభవదీయయశం బట్టిట్టనరాని విజయ మందెదుగాతన్

మీయౌదార్యమును మీస్నేహభావమును భగవంతుడు నిరంతరాభివృద్ధి గావించుగాత.

ఇట్లు

సంతమాగులూరుపోస్టు — భవదీయహృదయబంధువులు

కొప్పరగ్రామము 29-5-11 — కొప్పరపు సోదరకవులు.

ప్రధానపోషకులు

1 శ్రీశ్రీజగద్గురు విరూపాక్షస్వాములవారు.

పోషకులు.

1 తాడేపల్లి లక్ష్మీనరసింహారావుగారు, మక్తాదార్, చోల్లేరు.
2 పులిపాక పూర్ణయ్యపంతులుగారు, వకీల్, నర్సరావుపేట.
3 రంగావఝ్ఝల హనుమయ్యగారు జిల్లాకోర్టువకీలు, గుంటూరు
4 తిప్పరాజుకామేశ్వరరావుగారు, కరణం, దుగ్గిరాల.
5 రామసింగుగారు, నెల్లుట్ల.
6 పోలేపల్లి రాజేశ్వరరావు, దేశముఖుగారు పెద్దపల్లి.
7 దేవరాజుమురళీధరరావుగారు, ప్రొదెల.

అభినవసరస్వతి కార్యస్థానమున వెలకు దొరకు పుస్తకములు.

1	అళ్వయాచార్యవిజయము.	0-4-0
2	కరిణికోద్ధారిణి (పూరెపీరభద్రకవి)	0-4-0
3	వాసంతికాపరిణయము. (డ్రామా)	0-4-0
4	కంసవధము (ఇది7అంకములనాటకము)	0-8-0
5	చమత్కారమంజిరి. (సింహాద్రి వెంకటాచార్యులు)	0-4-6
6	విరూపాక్ష పీఠ గురుపరంపర.	0-2-0
7	నీతిగీతలు.	0-2-0

వలయువారలు సొమ్ముపంపిగాని వీ-పీ ద్వారాగాని యీక్రింది వారికి వ్రాసి తెప్పించుకొన వచ్చును.

జానపాటి పురుషోత్తం.
సబ్ యెడిటర్, జానపాడు.
పిడుగురాళ్ళపోస్టు, గుంటూరుజిల్లా.

GEMS FROM THE BHAGAVAD GITA.

భగవద్గీతారత్నములు.

శంకరభాష్యార్థసహితముగ నింగ్లీషర్థముం జేర్చి మృదుమధుర శైలితో ముద్దులుమూటగట్టునట్లు 125 పేజీలతో మంచిబయిండు చేయఁబడినది. వెల 0-2-0

వలయువారు మాకు వ్రాసుకొనవలయును.

తాటికొండ రామకృష్ణారావు, షరాబ్, గురజాల.